వేదధర్మ గ్రంథమాల-౨

వేదోక్త ఈశ్వరుడు

ఆధునిక విజ్ఞానము



మూలము

ధర్మదేవ విద్యామార్తండ (స్వామీ ధర్మానంద)

అనుకర్త: లోక లక్ష్మీనారాయణ

సంపాదక: ఆచార్య వేదవ్రత మీమాంసక

ప్రకాశకులు

ఆర్షగురుకులము వడ్లూరు

కామారెడ్డి, జిల్లా. ఇందూరు ౫౦౩౧౧౧

ప్రథమ ముద్రణము

సౌరశ్రావణము ౨౦౪౩ వి. సం.   మూల్యము

ప్రతులు: ౧౦౦౦   రూ॥ ౧-౫౦

ప్రస్తావన

యస్య ఛాయా మృతం యస్యఽమృత్యుః ॥యజు. ౨౫-౧౩॥

ఈశ్వరుని ఆశ్రయము మోక్షదాయకము, అనాశ్రయము మృత్యువు మొదలగు దుఃఖములకు కారణము.

మనుష్యుడు భగవంతుని తెలిసికొని సమస్త దుఃఖములనుండి ముక్తుడై ఆనందము ననుభవించును. మనుష్యుడు జన్మించినది, జీవించునది భగవంతుని తెలిసికొనుటకే. అతనిని తెలిసికొనుట వలన కలుగు క్లేశనివృత్తి, ఆనందానుభూతి సాటిలేనిది. చక్రవర్తి రాజ్యమును కూడ దానితో పోల్చలేము. చక్రవర్తి రాజ్యమువలన కలుగు సుఖము ఈశ్వరానుభూతి వలన కలుగు అనందానుభూతిముందు సముద్రము ముందు బింధువు వంటిదికూడ కాదు. ఈశ్వరానుభూతిని పొందినవారి జీవితములే దీనికి సాక్షి. ఉదా:- దయానందర్షి ప్రాపంచిక సుఖమువదిలి భగవంతుని తెలిసికొని ఆనందము ననుభవించెను. వేల సంవత్సరములనుండి లుప్తప్రాయమైన ఆ విద్యను మానవసమాజమున వ్యాపింపజేసి శాంతిని స్థాపించుటకు జీవితమును ధారపోసెను. ఈ కార్యములో ఎన్నిబాధలు సంభవించినను చివరికి విషపానము చేయవలసివచ్చినను వెనుకంజ వేయలేదు.

భగవంతుని తెలిసికొనిన వానికి ప్రపంచములో తన్ను గురించి చేయవలసిన కర్తవ్యమేమియు మిగిలియుండదు. అతడు జీవించి ఉండునంతవరకు ప్రాణికోటి కల్యాణము కొరకు యత్నము చేయుచునే యుండును. ఈశ్వరప్రాప్తి ధ్యేయముగా లేని మానవుడు ప్రాపంచిక సుఖము కొఱకు స్వార్థము, రాగము, ద్వేషములకు లోబడి నానాబాధ లనుభవించును. ఇతరులకు బాధలు కలిగించును.

పూర్వము సమస్త ప్రపంచము ఆస్తికత్వము ననుసరించెడిది. మధ్యకాలములో వేదవిద్య అడుగంటుటవలన వాస్తవిక ఈశ్వర స్వరూపము మనుష్యులకు అజ్ఞాతమై యుండెను. అనేకులు ఈశ్వరుని గురించి తమకు నచ్చినట్లుగా నమ్ముట, ప్రచారము చేయుట ప్రారంభించిరి. అవియే చివరికి మతములుగా మారినవి. అందులో ఒకటి క్రైస్తవము. క్రైస్తవ మతగురువులు అజ్ఞానములో స్వార్థములో మునిగి ఘోరముగా వ్యవహరింపసాగిరి. వారి మతగ్రంథమైన బైబిల్‌కు విరుద్ధముగ మాట్లాడినవారి ఎడ అమానుష కృత్యములు చేయదొడగిరి. అట్టి తరి కొందరు క్రైస్తవ మతములో = బైబిల్‌లో చెప్పబడిన ఈశ్వరునికి విరుద్ధముగా దేవుడులేడని ఉద్ఘోషింపసాగిరి. వారు బైబిల్ దేవుడు లేడని ఋజువు చేయుటకే ప్రయత్నింపసాగిరి. వారు నిజమైన దేవుని వ్యతిరేకించలేదు. ఆస్తికుల పేరుతో వ్యవహరింపబడువారు దుష్కర్మలు చేయుట వలన ఆస్తికత్వముపైననే ప్రజలకు సందేహము కాదొడగెను. ఈశ్వరుని తెలుసుకొనుటవలన, ధర్మము ననుసరించుటవలన జీవితము సుఖమయమగు నను విషయము

ఆస్తికులు తమ జీవితముద్వారా చూపలేక పోయిరి. ఈశ్వరుని తెలిసికొననిచో, ధర్మము ననుసరించనిచో సమస్యలు మనుష్యుని వెంబడించునను విషయమునుకూడ చూపలేక పోయిరి దాని ప్రభావమే ఇప్పుడు మనకు సమస్త ప్రపంచమున నాస్తిక్య రూపములో అగుపడుచున్నది. ఈనాడు మానవ సమాజములో తమను నాస్తికులను కొని గర్వించు గతిపట్టినది.

వీరు పొరపాటున "యావజ్జీవేత్ సుఖం జీవేత్ ఋణం కృత్వా ఘృతం పిబేత్। భస్మీభూతస్య దేహస్య పునరాగమనం కుతః॥ జీవించియున్నంత వరకు విషయభోగ ముల ననుభవించుచు సుఖముగా జీవించవలెను. ధనము లేకున్న ఋణము తీసికొని యైనను భోగముల ననుభవించవలెను. ఋణము చెల్లించవలసిన అవసరము లేదు. ఋణము ఇచ్చువాడు, పుచ్చుకొనువాడు ఇద్దరు చనిపోవుదురు పునర్జన్మయే లేనపుడు ఋణము చెల్లించవలసిన ప్రసక్తియే యుండదు. 'ఖావోపీవో మౌజ్ ఉడావో; ఈట్ డ్రింక్ అండ్ బీ మెర్రీ; త్రాగి, తిని, తందనాలాడుము." అను దానిని ఆదర్శముగా గ్రహించినట్లున్నది.

మానవుడు భౌతికసుఖము కొరకు లెక్కకుమించిన పశువులను = ఆవులను, మేకలను, గొర్రెలను, కోళ్ళను, చేపలను, కోతులను, కప్పలను, పాములను మున్నగు వాటిని చంపుచున్నాడు. మద్యపానము, ధూమ్రపానము, చాయ్‌త్రాగుట, కాఫీత్రాగుట చేయుచున్నాడు. జన్మనొసగి తన సర్వస్వాన్ని సమర్పించి తన సంతానముయొక్క జీవితమును సుఖమయము చేయగల్గు ఏకైక గురువు అగు మాతృమూర్తిని ధనమొసగి నగ్నముచేసి నాటకమాడించి నవ్వుచున్నాడు. తల్లి, తండ్రి, గురువు, దేశము, దైవము చేసిన ఉపకారమును మరచి అందరికి ద్రోహముచేయుటకు సరికొత్త ఉపాయములను వెదకుచున్నాడు. ఇట్లు నాస్తికముువైపు తీవ్రముగా పయనించుచున్నాడు. దీనికి సమాధానము, ఉపాయము కేవలము ఆస్తికత్వమే.

ఈ వ్యాసములో వేదోక్త ఈశ్వరుని స్వరూపము పేర్కొనబడినది నిజమైన ఆస్తికులు స్వీకరించిన వేదోక్త ఈశ్వరుని ఆధునిక భౌతిక వైజ్ఞానికులుసహితము అంగీకరించినటుల తెలుపబడినది. అంతేకాదు వారు రసాయన శాస్త్రము ద్వారా ఈశ్వరుని అస్తిత్వమును నిరూపించగలమని ఉద్ఘోషించుచున్నటుల తెలుపబడినది. కీ. శే. శ్రీ స్వామీ ధర్మానందగారు వ్రాసిన ఈ వ్యాసము నాస్తికత్వమును నిరోధించి ఆస్తికత్వమును వ్యాపింపజేయగలదు. దీనిని చదివి, మానవులు సమస్త క్లేశములకు సమస్యలకు నిలయమైన నాస్తికత్వమునువీడి పరమ ఆస్తికులై తమ జీవితమును, తోటిమానవ సమాజమును సుఖమయము చేయుదురుగాక।

భూమిక

భారతదేశము స్వతంత్రమైన పిదప ధర్మప్రధానమైన ఈ దేశమున కమ్యూనిజము, సమాజవాదము, విజ్ఞానములపేర అనీశ్వరవాదము, నాస్తికత్వముల ప్రచారము పెరుగుచున్నది.ధర్మప్రియులైన సజ్జనులందరికి నిది బాధాకరమైన విషయము. యువతీయువకులలో అనాచారము, చరిత్రహీనత, అవినీతి మున్నగునవి పెంపొందుచుండుట, దీని భయంకర పరిణామమే. ఈ ప్రవృత్తిని అరికట్టుట సుశిక్షితులైన ఆస్తికులందరి ముఖ్యకర్తవ్యము.

సామాన్యముగ విద్యార్థులకు "వైజ్ఞానికులందరును అనీశ్వరవాదులు,నాస్తికులునై యుండిరి.కావున నేటి యీ వైజ్ఞానికయుగమున జగత్కర్తయైన ఈశ్వరుని అస్తిత్వము నంగీకరించుటగూడ అంధవిశ్వాసమే" అని విద్యాలయములలో బోధింపబడుచున్నది. కొందరు పాశ్చాత్యవిద్వాంసులుగూడ స్వార్థబుద్ధితో ఈ విషయమున భ్రాంతభావములను వ్యాపింపజేసినారు. చరిత్ర మున్నగు రచనలద్వారా ఈ భ్రమలు విద్యార్థులలో నింపబడుచున్నవి. ఈ చిన్నపుస్తకమున వైదిక ఈశ్వరుని గురించి సప్రమాణముగ వ్రాయుచు 'వైదికధర్మము ఏకేశ్వరసిద్ధాంతమే.అది సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, జగత్కర్తయైన ఒకే పరమేశ్వరుని ఉపాసనను ప్రతిపాదించుచున్న' దని తెలుపబడినది. ఆధునికవిజ్ఞానపిత యనబడే సర్ఐజాక్ న్యూటన్, లార్డ్ కెల్విన్, సర్ ఆలివర్ లాడ్జ్, థామస్ ఎడిసన్, జగత్ప్రసిద్ధ మనీషి ఐన్‌స్టీన్, ఫ్లెమింగ్ మున్నగు గొప్పగొప్ప వైజ్ఞానికులు జగత్కర్త ఈశ్వరుని అస్తిత్వమును స్పష్టముగా సమర్థించినారు.ఏ వైజ్ఞానికులైతే ఈశ్వరుని అస్తిత్వమును తిరస్కరించినారో వారు బైబిలు, కురాన్ మున్నగువానిలో ప్రతిపాదింపబడిన మానవునివంటి కల్పిత ఈశ్వరుని (Anthromophic Conception of God) నిరాకరించినారే కాని యుక్తిసంగతమైన జ్ఞానమాత్రుడగు ఈశ్వరునిగాదు. ఈ సత్యమును ప్రచారముచేయుట వలన విద్యావంతులైన యువతీయువకులలో వ్యాపించుచున్న నిందితమైన నాస్తికప్రవృత్తి అరికట్టబడగలదని వారికి వైదిక ఈశ్వరుని శుద్ధస్వరూప జ్ఞానము లభింపగలదని ఆశించుచున్నాను.

ఇట్లు

ధర్మదేవ విద్యామార్తండ

శ్రీ స్వామీ ధర్మానందగారు పూర్వాశ్రమములో ధర్మదేవ విద్యామార్తండ అను పేరుతో పిలువబడుచుండిరి.

వేదోక్త ఈశ్వరుడు – ఆధునిక విజ్ఞానము

పరమేశ్వరుడు ఒకడే, అనేకులు లేరు. అతడు సచ్చిదానందస్వరూపుడు, సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, నిరాకారుడు, నిర్వికారుడు, అజన్ముడు, అవినాశి, న్యాయకారి, దయాళువు, జగత్తును రచించి ధారణమొనర్చి లయము చేయువాడు. ఇది వేదము ప్రతిపాదించుచున్న ఈశ్వర స్వరూపము. పక్షపాతము వీడి వేదములను పరిశీలించినచో ఇది సర్వవిధముల విజ్ఞానసమ్మతము, బుద్ధిసంగతము, యుక్తియుక్తము అని స్పష్టమగును.

వేదములలో తప్ప ఇతర పురాణాదులందు ఏకేశ్వరుని స్థానమున బహుదేవతా వాదము కనిపించును. ఈ బహుదేవతావాదమును విజ్ఞానము అంగీకరింపదు. ఈశ్వరుడు ఒకడే అని అనేక వేదమంత్రములలో పేర్కొనబడినది. విస్తారభయము వలన కొన్ని మంత్రములను మాత్రమే ఉదహరించుచున్నాను.

వేదోక్త ఏకేశ్వరుడు

య ఏక ఇత్ తము ష్టుహి కృష్టీనాం విచర్షణిః ।
పతిర్జజ్ఞే వృషక్రతుః ॥ఋ. ౬–౪౫–౧౬॥

ఈ మంత్రమున స్పష్టముగా ఇట్లుపదేశింపబడినది–ఓ మానవా! (యః) ఎవడు (ఏక ఇత్) ఏకమాత్రుడో (కృష్టీనాం విచర్షణిః) సమస్త మానవులను చక్కగా నెరుగు సర్వజ్ఞుడో (వృషక్రతుః) సుఖములను వర్షించు కర్మలు, జ్ఞానముగల సర్వశక్తిమంతుడో (పతిః జజ్ఞే) అందరికి స్వామియో (తం ఉ స్తుహి) అతనినే నీవు సదా స్తుతించుము. 'ఏకః ఇత్' అను శబ్దములు అత్యంత స్పష్టముగ ఒకే ఈశ్వరుని స్తుతిని, పూజను సూచించుచున్నవి,

మా చిదన్యద్ వి శంసత సఖాయో మా రిషణ్యత।
ఇంద్రమిత్ స్తోతా వృషణం సచా సుతే ముహురుక్థా చ శంసత॥ఋ.౮–౧–౧॥

ఓ (సఖాయః) మిత్రులారా! (మా చిత్ అన్యద్ వి శంసత) మీరు ఇతరులెవరిని విశేషముగ స్తుతింపకుడు = ప్రార్థింపకుడు, ఉపాసింపకుడు. ఇట్లు ఇతరుల స్తుతి ప్రార్థనోపాసనల నొనర్చి (మా రిషణ్యత) దుఃఖము ననుభవింపకుడు ఒంటరిగను (సచా సుతే) సామూహికముగను చేసిన యజ్ఞములందు (వృషణమ్) సుఖము, శాంతి మరియు ఆనందములను వర్షించు (ఇంద్రం ఇత్) ఒకే ఒక పరమేశ్వరుని మాత్రమే (స్తోత) స్తుతింపుడు (చ) మరియు (ముహుః) మాటి మాటికి అతని (ఉక్థా శంసత) స్తుతివాక్యములనే ఉచ్చరించుడు.

ఈ మంత్రమున సుఖ, శాంతి, ఆనందముల వర్షించు ఒకే పరమేశ్వరుని స్తుతిప్రార్థనోపాసనల చేయవలె నని, ఇతరుల స్తుతింపవలదని స్పష్టముగ పేర్కొన

బడినది. ఇతరులస్తుతి దుఃఖములకు కారణమని తెలుపబడినది. పాఠకులు ఈ విషయమును జాగ్రత్తగా గమనించగలరు. 'ఇది పరమైశ్వర్యే' ధాతువునుండి ఇంద్రశబ్దమేర్పడును. కావున దానికి పరమేశ్వరుడని అర్థము. అందు సందేహమునకు తావులేదు. సాయణాచార్యాది పౌరాణిక భాష్యకారులకుగూడ అనేక స్థలములందు ఇంద్రశబ్దమునకు పరమేశ్వరుడని అర్థము వ్రాయవలసి వచ్చినది. ఉదాహరణకు—

ఇంద్ర క్రతుం న ఆభర పితా పుత్రేభ్యో యథా।
శిక్షా ణో అస్మిన్ పురుహూత యామని జీవా జ్యోతిరశీమహి॥సామ.౩-౨-౨౭॥

ఈ సామవేదమంత్ర భాష్యమున సాయణాచార్యుడు 'ఇంద్ర' శబ్దమునకు అనేక గుణవిశిష్టుడైన పరమేశ్వరుడు అని అర్థము వ్రాసినాడు. ఇంద్ర, మిత్ర, వరుణ, అగ్ని, యమ, మాతరిశ్వా మున్నగు శబ్దములను గాంచి పలువురు భ్రమకు లోనగుచున్నారు. వారు వేదములు అనేకేశ్వరవాదమును సమర్థించుచున్నవని భావించుచున్నారు. కాని పక్షపాతను వీడి వేదములను పరిశీలించినచో ఈ భ్రమ పూర్తిగ తొలగిపోవును. ఋగ్వేద ప్రథమమండలముననే ఇట్లు స్పష్టము చేయబడినది-

ఇంద్రం మిత్రం వరుణమగ్నిమాహురథో దివ్యః స సుపర్ణో గరుత్మాన్।
ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః
॥ఋ. ౧—౧౬౪—౪౬॥

తాత్పర్యము:— (విప్రాః) విద్వాంసులైన జ్ఞానులు (ఏకం సద్) సత్స్వరూపుడైన ఒకే పరమేశ్వరుని వివిధ గుణములను ప్రకటించుటకు, అతనిని ఇంద్ర,మిత్ర, వరుణ, మున్నగు అనేక నామములతో పిలుతురు. పరమైశ్వర్య సంపన్నుడగుటవలన ఆ పరమేశ్వరుని ఇంద్రుడని, అందరికి స్నేహితుడగుటవలన మిత్రుడని, సర్వశ్రేష్ఠుడు, అజ్ఞానాంధకార నివారకుడును అగుటవలన (వరణీయః, అజ్ఞానాంధకారనివారకో వా) వరుణుడని, జ్ఞానస్వరూపుడు మరియు సర్వులకు అగ్రగణ్యుడైన నాయకుడగుటవలన అగ్ని (అంచు గతిపూజనయోః) అని, సర్వనియామకుడగుటవలన యముడనియు, ఆకాశమున జీవాదులందు అంతర్యామి రూపమున వ్యాపకుడగుటవలన మాతరిశ్వా మున్నగు నామములతో ఆ ఒక్కనినే స్తుతించుచున్నారు.

అర్నెస్ట్‌వుడ్ ఐరోపాఖండమున ఒక సుప్రసిద్ధ విద్వాంసుడు,ఆలోచనాపరుడు. అతడు "An Englishman Defends Mother India" అనే పుస్తకమున ఈ మంత్రమునకు అనువాదము చేయుచు దిగువ టిప్పణి వ్రాసినాడు.

In the eye of the Hindus, there is but one supreme god this was stated long ago in the Rigveda in the following words-"Ekam sadvipraa bahudha vadanti" which may be translated, "The sages name the One Being Variously."

అనగా హిందువుల దృష్టిలో పరమేశ్వరుడు కేవలమొక్కడే. ఈ సత్యము అతి ప్రాచీన కాలమున ఋగ్వేదమున"ఏకం సద్విప్రా బహుధా వదన్తి"అని ప్రతిపాదింప బడినది. దీనిని "ఋషులు ఒకే పరమేశ్వరుని వివిధ నామములతో పేర్కొందురు" అనవచ్చును.

ఐరోపాఖండములోని సమకాలిక సంస్కృతజ్ఞులలో అధిక సుప్రసిద్ధులు మోక్షముల్లరు. అతడు మొదట తన రచనలలో వేదములు 'హినోథే ఇజమ్, Heno-theism లేదా అతిస్తుతిదేవతాప్రతీకవాదములు అని తెలుపుటకు ప్రయత్నించెను. కాని ఋషి దయానందరచిత ఋగ్వేదాది భాష్యభూమికను చదివిన తర్వాత వ్రాసిన చివరి గ్రంథమున''The Six Systems of Philosophy'' వేదములలో ఇంద్ర, మిత్ర, అగ్ని, వరుణ, మాతరిశ్వా, ప్రజాపతి మున్నగు శబ్దములద్వారా వాస్తవమున అనంతుడు నిర్వికారుడునైన ఒకే ఈశ్వరుడు ప్రతిపాదింపబడెనను సత్యమును అతనికి అంగీకరింపవలసి వచ్చెను.

ప్రో. మోక్షమూలర్ మరియు ఇతర అనేక ఐరోపావిద్వాంసులు క్రైస్తవ మత పక్షపాతమువలననో వికాసవాద పక్షపాతమువలననో ఏకేశ్వరసిద్ధాంతమును ప్రతిపాదించు వేదమంత్రములను తర్వాత రచింపబడినవిగా తెలుప యత్నించిరి.ఇది వారి స్వకపోల కల్పన. ఈ పక్షపాతమునకు స్పష్టమైన ప్రమాణము మోక్షమూలరు రచించిన ''Vedic Hymns'' అనే గ్రంథమున లభించును. అతడు పేర్కొన్న 'హిరణ్యగర్భః సూక్తము (ఋ. ౧౦-౧౨౧) నందు

హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్ ॥౧॥
యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ ॥౩॥
యో దేవేష్వధి దేవ ఏక ఆసీత్ కస్మై దేవాయ హవిషా విధేమ ॥౮॥
తతో దేవానాం సమవర్తతాసు రేకః కస్మై దేవాయ హవిషా విధేమ ॥౭॥

మున్నగు మంత్రములలో స్పష్టమైన ఏకేశ్వర ప్రతిపాదన గలదు. ఈ సత్యమును మోక్షమూలరు స్వయముగ ''History of Ancient Sanskrit Literature'' అనే గ్రంథమున నీ దిగువ మాటలలో అంగీకరించినాడు.

I add only one more hymn (Rig. 10-121) in which the idea of one god is expressed with such power and decision that it will make us hesitate before we deny to the Aryans an instrinctine mono theism.

తాత్పర్యము:- నేను మరొక సూక్తమును (ఋ. ౧౦-౧౨౧) పేర్కొన దలచినాను. అందు ఏకేశ్వరభావము ఎంతయో ప్రబలముగను, నిశ్చితముగను, ప్రక

టించబడినవి. కావున ఆర్యుల స్వాభావిక ఏకేశ్వరరూపమును నిరాకరించుటకు మిక్కిలి సంకోచింపవలసి యుండును. ఇట్లు ఆర్యుల ఏకేశ్వరసిద్ధాంతమును అంగీకరించియు స్వార్థమునకు లోనై దానికిట్లు క్రింద టిప్పణి వ్రాసెను.

This is one of the hymns which has always been suspected as modern by European interpreters. (Vedic Hymns-P-3)

ఐరోపా భాష్యకారులు నవీనమైనవని సదా సందేహించినట్టి సూక్తులలో ఇది యొకటి. 'ప్రజాపతే న త్వదేతాన్యన్యో విశ్వా జాతాని పరితా బభూవ। (ఋ. ౧౦—౧౨౧-౧౦) దీనికి మోక్షమూలరు వ్రాసిన టిప్పణి

This last verse is to my mind the most suspicious of all.

పరమేశ్వరుని సంబోధించుచు అతడుగాక అన్యుడెవడు గూడ ఈ సమస్త విశ్వము (జగత్తు)న వ్యాపించి దానికి స్వామియైనవాడు లేడు అని తెలుపు ఈ చివరి మంత్రము అన్నిటికన్న అధికసందేహాస్పద మైనదని నా యభిప్రాయము.

వేదములో ఏకేశ్వరసిద్ధాంత ప్రతిపాదనకు ప్రబలమైన ప్రమాణ మున్నప్పటికిని ఇతడు వేదములందు ఏకేశ్వరత్వపు ఉత్కృష్ట ఉపదేశముగలదని అంగీకరించుటకు సంసిద్ధుడుగాక వెనుదీయును. ఋ. ౬-౨౨-౧లో సర్వవ్యాపకుడు సర్వజ్ఞుడు అయిన ఒకే ఈశ్వరునిస్తుతి మరియు ఉపాసన చేయుటకు ఎంత స్పష్టముగ ఆదేశించబడినదో గమనింపుడు.

య ఏక ఇద్ హవ్యశ్చర్షణీనామ్ ఇంద్రం తం గీర్భిరభ్యర్చ అభిః।
యః పత్యతే వృషభో వృష్ణ్యావాన్, సత్యః సత్వా పురుమాయః సహస్వాన్॥

తాత్పర్యము:- (యః) ఏ (ఇంద్రః) పరమేశ్వరుడు (చర్షణీనామ్) సమస్త మానవులకు. (ఏకఃఇత్) ఒకడే (హవ్యః) పూజనీయుడో (తమ్)ఆతనిని (అభిర్గీర్భిః) ఈ వాణుల (స్తుతుల) ద్వారా (అభి-అర్చ) నలువైపులనుండి ప్రేమపూర్వకముగ పూజించుడు. (యః వృషభః)సుఖ, శాంతి ఆనందమును వర్షించువాడు (వృష్ణ్యావాన్) సర్వశక్తిమంతుడు(సత్యః)సత్యస్వరూపుడు(సత్వా పురుమాయః సహస్వాన్ పత్యతే) అత్యధిక బుద్ధిశాలి, సర్వజ్ఞుడు మరియు సర్వవిధ బలసంపన్నుడు అయినందున అందరిని పరాజితులనొనర్చువాడు, సకల జగత్పతి ఆ పరమేశ్వరు డొకడే పూజనీయుడు.

ఇట్లు ఈ మంత్రమున పరమేశ్వరుడు సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు సర్వశక్తిమంతుడు సమస్త జగత్తునకు స్వామి యని తెలుపుచు అతని మానసపూజ విధింపబడినది. ఇంతకన్న స్పష్టమైన ఏకేశ్వర ప్రతిదపాన మరెచటనైన నుండునేమో నిష్పాక్షిక పాఠకులే ఆలోచింతురుగాక।

ఋగ్వేదము ౧౦-౮౨లో విశ్వకర్మ, జగత్కర్త యను పేర్లతో ఆ పరమేశ్వరుని స్మరిస్తూ ఏకేశ్వరసిద్ధాంతము స్పష్టముగ ప్రతిపాదించబడినది. రెండవ మంత్రమున విశ్వకర్మ జగత్కర్త పరమేశ్వరుని గుణములను క్రిందివిధముగ వర్ణించుచు అతడు ఒకడేయని ప్రతిపాదింపబడినది.

విశ్వకర్మా విమనా ఆద్విహాయా ధాతా విధాతా పరమోత సందృక్।
తేషామిష్టాని సమిషా మదన్తి యత్రా సప్తఋషీన్ పర ఏకమాహుః॥
(ఋ· ౧౦-౮౨-౨)

తాత్పర్యము:- ఆ (విశ్వకర్మా) జగత్కర్తయైన పరమేశ్వరుడు (విమనాః అత్ విహాయాః) వివిధ మనస్సులకు స్వామి, ఆకాశమువలె వ్యాపకుడు (ధాతా) ప్రపంచమును ధరించువాడు.(విధాతా)విశేషించి సూర్యచంద్రాది లోక-లోకాంతరములను ధరించి పోషించువాడు. (పరమా) అతి ఉత్కృష్టుడు (ఉత్) మరియు (సందృక్) సర్వజ్ఞుడు. (యత్ర) పరమేశ్వరుని విషయమున విద్వాంసులీవిధముగ (ఆహుః) పేర్కొనుచున్నారు-అతడు (సప్తఋషీన్పరః)సప్తేంద్రియముల కతీతుడు (ఏకమ్) ఒకడే (యత్ర) పరమేశ్వరుని ఆశ్రయమువలన (తేషామ్) ఇంద్రియాదులచే (ఇష్టాని) కోరబడు, సమస్త భోగ్యపదార్థములు (ఇషా) పరమేశ్వరుని ప్రేరకశక్తివలన (సం మదన్తి) చక్కగా ఆనందకారక మగుచున్నవి.

ఈశ్వరుడు జగత్కర్త, భర్త, సర్వజ్ఞుడు, ఇంద్రియాతీతుడు ఒకడేయని ప్రతిపాదింపబడినది. ఇది సుస్పష్టము.ఇందు సందేహమునకు అణుమాత్రమును తావు లేదు. ఈ సూక్తములోని మహత్వపూర్ణమైన ౩వ మంత్రమును ఈ సందర్భమున పేర్కొనుట ఎంతేని అవసరము.ఇందు పరమేశ్వరుడొకడే యనియు అతడు దేవతల సమస్త నామములను ధరించు వాడనియు తెలుపబడినది.

యో నః పితా జనితా యో విధాతా ధామాని వేద భువనాని విశ్వా।
యో దేవానాం నామధా ఏకఏవ తం సంప్రశ్నం భువనా యన్త్యన్యా॥
॥ఋ. ౧౦-౮౨-౩; యజు. ౧౭-౨౭; అథ. ౨-౧-౩॥

తాత్పర్యము:- (యః నః పితాః) పరమేశ్వరుడు మన రక్షకుడు, (జనితా) ఉత్పాదకుడు (యః) అతడు (విధాతా) విశేషరూపమున మనలను ధారణమొనర్చువాడు (విశ్వాధామాని) సమస్త స్థానములను, లోకములను (భువనాని) ఉత్పన్నములైన పదార్థములను (వేద) తెలిసినవాడు (యః దేవానాం నామధా ఏకః ఏవ)ఇంద్ర, మిత్ర, వరుణ, అగ్ని, యమ మున్నగు సమస్త దేవతల నామములను విశేషముగ ధారణమొనర్చు దేవుడు ఒకడే (తమ్ సంప్రశ్నమ్) చక్కగా తెలిసికోదగిన ఆ

పరమేశ్వరునే (అన్యా భువనా) ఇతర సమస్తలోకములును, ప్రాణులును (యంతి) చేరుచున్నవి. ఈ మంత్రమున పరమేశ్వరుడు పాలకుడు, ఉత్పాదకుడు, పితా, సర్వజ్ఞుడు, సర్వధారకుడు అనియు, ఒకడే యనియు స్పష్టముగ పేర్కొనబడినది. గుణములనుబట్టి అతనికి అనేక నామములు గలవు. అనగా అగ్ని, ఇంద్ర, మిత్ర, వరుణ, రుద్ర మున్నగునవన్నియు ముఖ్యముగా గుణగనియైన ఒకేఒక పరమేశ్వరుని నామములు. గౌణ రూపమున ఇవి అన్యులకును వర్తించును. దీనికి మించిన ఏకేశ్వర సిద్ధాంత ప్రతిపాదన, అనేకేశ్వరవాద నిరాకరణ వేరే ఏమి యుండును?

సోఽర్యమా స వరుణః స రుద్రః స మహాదేవః ।
సో అగ్నిః స ఉ సూర్యః స ఉ ఏవ మహాయమః ॥అథర్వ. ౧౩౪-౪,౫॥

ఈ మంత్రములోను అర్యమా, వరుణ, రుద్ర, మహాదేవ, అగ్ని, సూర్య, మహాయమ మున్నగు నామములతో ఆ పరమేశ్వరుడే సంబోధింపబడినాడు.

దివ్యో గంధర్వో భువనస్య యస్పతిరేక ఏవ నమస్యో విక్షీవ్ద్యః ।
తం త్వా యామి బ్రిహ్మణా దివ్య దేవ నమస్తే అస్తు దివి తే సధస్థమ్॥
(అథర్వ. ౨-౨-౧)

మృడాద్ గంధర్వో భువనస్య యస్పతిరేక ఏవ నమస్యః సుశేవాః॥
(అథర్వ. ౨-౨-౨)

న ద్వితీయో న తృతీయశ్చతుర్థో నాప్యుచ్యతే। న పంచమో న షష్ఠః సప్తమో నాప్యుచ్యతే। నాష్టమో న నవమో దశమో నాప్యుచ్యతే స ఏష ఏక వృదేక ఏవ॥ (అథ. ౧౩-౪-౧౬, ౧౭,౧౮,౨౦) మున్నగు మంత్రములందు గూడ నమస్కరింపదగినవాడా పరమాత్ముడొక్కడే యని స్పష్టముగా తెలుపబడినది.

'ఏక ఏవ నమస్యః విక్షు ఈడ్యః' 'ఏక ఏవ నమస్యః సుశేవాః।' ఈ మాటలు స్వర్ణాక్షరములలో వ్రాయదగినవి.ఇందు జీవేశ్వర భేదముగూడ స్పష్టముగ నున్నది. దీనియందు ఆ 'ఏక ఏవ నమస్యః' ఒక పరమాత్ముడే నమస్కరింపదగిన వాడు. అతడు 'విక్షు ఈడ్యః' సమస్త ప్రజలందు పూజనీయుడు.ఏలన అతడు 'సుశేవాః' = ఉత్తమసుఖప్రదాత. అతడే 'భువనస్య పతిః'—సమస్త ప్రపంచమునకు స్వామి = అధిపతి మరియు రక్షకుడు. ఆ పరమాత్మ ఒక్కడే. ఇద్దరు, ముగ్గురు, నల్గురు, అయిదుగురు, అర్గురు, ఏడ్గురు, ఎనమండుగురు, తొమ్మండుగురు, పది పరమేశ్వరులు లేరు. (ఏకః) ఒకడు. (ఏకవృత్) ఒకడే సర్వవ్యాపకుడై యున్నాడు. (ఏకః ఏవ) అతడు కేవలమొకడే. ఇంతకన్న స్పష్టమైన ఏకేశ్వర సిద్ధాంత ప్రతిపాదన ఇంకేదైనను ఉండునా?

వేదోక్త ఈశ్వరస్వరూపము:— వేదోక్త ఈశ్వరస్వరూపమును ఒకే మంత్రమున పేర్కొనదలచిన నిస్సందేహముగ దిగువ యజుర్వేద మంత్రమే సరిపోవును.

స పర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమస్నావిరం శుద్ధమపాపవిద్ధమ్।
కవిర్మనీషీ పరిభూః స్వయంభూర్యాథాతథ్యతోఽర్థాన్, వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః ॥యజు. ४०—८॥

ఈశ్వరుడు సర్వవ్యాపకుడు, సర్వశక్తిమంతుడు, స్థూల-సూక్ష్మ-కారణశరీర రహితుడు, నాడీబంధన రహితుడు, వ్రణరహితుడు, స్నాయురహితుడు, శుద్ధుడు, పవిత్రుడు, సర్వపాపరహితుడు, సర్వజ్ఞుడు, మనస్సునకు సాక్షి, దుష్టులను తిరస్కరించువాడు, స్వయంభువు. అతడు (శాశ్వతీభ్యః సమాభ్యః) అనాది జీవరూప ప్రజల కల్యాణమునకై (యాథాతథ్యతః) యథార్థరూపమున పదార్థములను రచించి వేదము ద్వారా వానిని నిత్యజీవులకు తెలియపరచుచున్నాడు. 'శాశ్వతీభ్యః సమాభ్యః' అను శబ్దములవలన అనాది నిత్యజీవుల సత్తా మరియు యాథాతథ్యతః, అర్థాన్ వ్యదధాత్ అను శబ్దములవలన జగత్తుయొక్క వాస్తవికతగూడ స్పష్టమగుచున్నది. 'బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః' అని అద్వైత వేదాంతము ప్రతిపాదించే జగత్తుయొక్క మిథ్యాత్వము వేదసమ్మతము కాదు.

జీవేశ్వరుల భేదము:—జీవేశ్వరుల భేదమును స్పష్టముగ ప్రతిపాదించు వందల కొలది మంత్రములు వేదములో గలవు. వేదములో ఎక్కువ మంత్రములు ప్రార్థనా విషయకములు. ప్రార్థన ఉపాస్య-ఉపాసక, సేవ్య-సేవక పితాపుత్రాది భేదములు పాటించినప్పుడే సంభవమగును. గ్రంథవిస్తరణ భీతిచే స్పష్టమైన కొన్నిమంత్రములను మాత్రమే క్రింద నుదాహరించుచున్నాను. పక్షపాత రహితముగ నాలోచించినచో వీని అర్థ విషయమున గూడ ఎట్టి సందేహమునకు వీలుండదు.

'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభి చాకశీతి॥ఋ. ౧-౧౬४-౨౦॥

ఈ మంత్రమున జీవాత్మ పరమాత్మలు రెండు పక్షులుగా ఉదాహరింపబడినవి. అవి రెండును చేతనములు, నిత్యములు అగుటచే సహకరించుకొను మిత్రులై యున్నవి నిత్యస్వభావమున సమానత గల ప్రకృతిరూప వృక్షముపైన కూర్చున్నవి. (తయోః) ఆరెండింటిలో ఒకటి కర్మానుసారము (స్వాదుపిప్పలమ్) స్వాదు అస్వాదు ఫలములను అనుభవించుచుండును. (అన్యః) రెండవది కర్మఫలభోగమును అనుభవించక (అభి చాకశీతి) సర్వజ్ఞ సాక్షియై జీవులు చేసిన కర్మలను అన్నివైపులనుండి చూచుచుండును. ఇట్లు ఈ మంత్రమునందలి శబ్దములవల్ల జీవాత్మ పరమాత్మల భేదము స్పష్టమగుచున్నది.

౨) క్రింది ఋగ్వేద (౧౦-౮౨-౭)మంత్రమున జీవేశ్వర భేదము అత్యంత స్పష్టముగ ప్రతిపాదింపబడినది.

న తం విదాథ య ఇమా జజానాఽన్యద్ యుష్మాకమంతరం బభూవ।
నీహారేణ ప్రావృతా జల్ప్యా చాఽసుతృప ఉక్థశాసశ్చరన్తి॥

అర్థము:- ఓ జీవులారా ఈ సమస్త పదార్థములను ఉత్పన్నముచేసిన ఆ పరమాత్మను మీరు తెలిసికొనలేదు. ఆ బ్రహ్మ జీవులైన మీకన్న (అన్యత్) భిన్నమైనప్పటికిని, (యష్మాకం అన్తరం బభూవ) మీలోనే విద్యమానుడై యున్నాడు. అజ్ఞానాంధకారముచే ఆవరింపబడిన మీరు స్వార్థులు, కపటులు, దాంభికులు నైనందున సర్వవ్యాపకుడైన ఆ బ్రహ్మను మీరు తెలిసికొనలేకున్నారు।అని మంత్ర ఉత్తరార్ధమున పేర్కొనబడినది. ఇట్లు పరమేశ్వరునకును అతడుత్పన్నముచేసిన పదార్థములకును, జీవులకును భేదము ఈ మంత్రమున స్పష్టముగా నిరూపింపబడినది. ఇదే మంత్రము యజుర్వేదము (౧౭-౩౧)లో గూడ కలదు.

య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద, యస్యాత్మా శరీరమ్।
య ఆత్మానమన్తరో యమయతీ స త ఆత్మాన్తర్యామ్యమృతః॥

మున్నగు వాక్యములు మంత్రమునకు వ్యాఖ్యాన రూపములుగ అగపడుచున్నవి. ఇందు ఇట్లు పేర్కొనబడినది.పరమాత్ముడు ఆత్మయందు నివసించుచున్నను ఆత్మకన్న భిన్నమైనవాడు. అజ్ఞానియైన ఆత్మ అతనిని తెలిసికొనదు. ఆత్మనివాసమునకు శరీరము ఆధారమై యున్నది. అందరి ఆత్మలో ఉండి అందరిని వశమందుంచువాడు ఓ గార్గీ! అవినాశియైన ఆ పరమాత్మ అంతర్యామి. సాయణాచార్య, ఉవ్వట, మహీధరాది అద్వైతవాదులైన ఆచార్యులు దీనిని ఎట్లో ఒకట్లు సాగదీసి అద్వైతవాదమును సమర్థించుటకు యత్నించిరి.

౩) క్రింది మంత్రము (ఋ. ౮-౯౬-౬)గూడ జీవ, ఈశ్వర ప్రకృతులు, ప్రకృతినుండి ఉత్పన్నమైన జగత్తు వీనిభేదమును స్పష్టముగ తెలుపుచున్నది.

తము ష్టవామ య ఇమా జజాన విశ్వా జాతాన్యవరాణ్యస్మాత్।
ఇంద్రేణ మిత్రం దిధిషేమ గీర్భిరుపో నమోభిర్వృషభం విశేమ॥

మనము (తం ఉ స్తవామ)ఆ ఈశ్వరునే స్తుతించవలెను. (యః ఇమా జజాన) అతడే ఈ సూర్యాది పదార్థములన్నిటిని సృజించెను.(విశ్వా జాతాని అపరాణి అస్మాత్) ఉత్పన్నమైన ఈ సమస్త పదార్థములు ఆ పరమేశ్వరునికన్న అత్యంతహీనములు. (ఇంద్రేణ) ఆత్మద్వారా మనము (మిత్రేన దిధిషేమ) అందరికి నిజమైన మిత్రుడు అయినట్టి పరమేశ్వరుని ధ్యానించవలెను. (నమోభిః గీర్భిః) నమోవాకములతో

(వృషభమ్) సుఖముల వర్షించు పరమాత్మని (ఉప విశేమ) సమీపించవలెను-ఉపాసించవలెను.

౮) త్వం హి శశ్వతీనాం పతీ రాజా విశామసి (ఋ. ౮-౯౫-౩) ఓ పరమేశ్వరా! (త్వం హి) నిశ్చయముగా నీవే (శశ్వతీనాం ప్రజానాం) జీవరూప నిత్య ప్రజలకు (పతిః అసి) స్వామివి. ఈ మంత్రమున పరమేశ్వరుడు జీవరూప సనాతన ప్రజలకు స్వామియని తెలుపబడినది. ఇది వాటి పరస్పర భేదమును స్పష్టముగ సూచించుచున్నది.

౯) ఈ క్రింది సుప్రసిద్ధ మంత్రముగూడ జీవేశ్వరుల భేదమును అత్యంత స్పష్టముగ ప్రమాణీకరించుచున్నది. ఇందు భగవంతునితో నిట్లు ప్రార్థించబడినది-

ఇంద్ర క్రతుం న ఆ భర పితా పుత్రేభ్యో యథా।

శిక్షా ణో అస్మిన్ పురుహూత యామని జీవా జ్యోతిరశీమహి॥ఋ.౭-౩౨-౨౬; సామ. ౨౫౯ ఐంద్రపర్వము॥ (ఇంద్ర) ఓ పరమేశ్వరా! (పితా పుత్రేభ్యః యథా) తండ్రి సంతానమునకు జ్ఞానమునిచ్చునట్లే నీవు (నః) మాకు (క్రతుం ఆ భర) ఉత్తమ జ్ఞానమును, బుద్ధిని ఇమ్ము. (పురుహూత) అనేకభక్తులచే పిలువ (కీర్తింప) బడిన ఓ ప్రభూ! (అస్మిన్ యామని) ఈ సంసారమార్గమున-'యము ఉపరమే' చిత్తవృత్తుల నిరోధము అనే యోగమార్గమును (నః శిక్ష) మాకు నేర్పుము. దానివలన (జీవాః) జీవులమైన మేము (జ్యోతిః అశీమహి) జ్ఞానజ్యోతి స్వరూపుడవైన నిన్ను పొందుదుము గాక! సామవేదమున సాయణాచార్యుడు దీనికి భాష్యము వ్రాసినాడు. అందు నిరుక్త ప్రమాణముద్వారా 'ఇంద్ర' శబ్దమునకు పరమాత్ముడని అర్థమొసగినాడు. ఆ భాష్య మిట్లున్నది-

ఏవం గుణవిశిష్టపరమాత్మన్! త్వం (క్రతుం) కర్మ స్వవిషయజ్ఞానం వా (నః) అస్మభ్యం (ఆ భర) ఆహర, ప్రయచ్ఛేత్యర్థః, తత్ర దృష్టాంతః పితా పుత్రేభ్యో యథా లోకే విద్యాం ధనం వా ప్రయచ్ఛతి తథా (నః) అస్మభ్యం విద్యాం ధనం ప్రయచ్ఛ. హే (పురుహూత) బహుభిరాహూతేంద్ర! (యామని) సర్వైః ప్రాప్తవ్యేఽస్మిన్ ప్రకృతే బ్రహ్మణి (జీవాః) వయం (జ్యోతిః) పరంజ్యోతిః (అశీమహి) సేవేమహి। (శ్రీ సాయణాచార్యకృత సామవేదసంహితాభాష్యం జీవానంద వి. సా. సంపాదితం, కలకత్తా పృ. ౧౩౭)

మాధవుడుగూడ తానొనర్చిన సామవేదభాష్యమున 'త్వద్దత్తయా చ ప్రజ్ఞయా జీవాః- జీవంతో వయం (జ్యోతిః) జ్ఞానం (అశీమహి) ప్రాప్నుయామేత్యర్థః॥' సామవేదసంహితా సభాష్యా, అడయార్ పృ. ౧౯౦॥ అని ఇంచుమించగ ఇదే అర్థమొసగి

నాడు. మంత్రములోని శబ్దములు అత్యంత సుస్పష్టములు. అవి జీవ-పరమేశ్వరుల భేదమును ఎంతయో స్పష్టముగా వ్యక్తమొనర్చుచున్నవి. ఏ విద్వాంసుడును దీనిని కాదనలేడు.

౬. ఓమ్ క్రతో స్మర క్లిబే స్మర కృతం స్మర ॥యజు. ౪౦-౧౫; ఈశోపనిషత్॥ అను మంత్రము ఈ సందర్భమున పేర్కొనదగియున్నది. ఓ (క్రతో) కర్మశీల మానవా! నీవు (ఓమ్ స్మర) ఓం పదవాచ్యుడు, సర్వరక్షకుడునైన పరమేశ్వరుని స్మరింపుము.(క్లిబే స్మర) శక్తి ప్రాప్తికై పరమేశ్వరుని స్మరింపుము. మరియు(కృతం స్మర) నీవు చేసిన కర్మలను స్మరింపుము-ఆత్మనిరీక్షణ చేసికొనుము. అని ఇందు గూడ జీవేశ్వరుల భేదము స్పష్టముగా ప్రతిపాదింపబడినది.

యుంజతే మన ఉత యుంజతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః।
వి హోత్రా దధే వయునావిదేక ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః
॥యజు. ౧౧-౪॥

యో నో దాతా స నః పితా మహాం ఉగ్ర ఈశానకృత్ ॥ఋ. ౮-౫-౨-౫॥
యో భూతానామధిపతిర్యస్మింల్లోకా అధి శ్రితాః। య ఈశే మహతో మహాన్స్
తేన గృహ్ణామి త్వామహం మయి గృహ్ణామి త్వామహమ్ ॥యజు. ౨౦-౩౨॥
సదసస్పతిమద్భుతం ప్రియమింద్రస్య కామ్యమ్। సనిం మేధామయాసిషమ్॥
యజు. ౩౨-౧౩॥ ఇట్లు జీవేశ్వరుల భేదమును సూచించు అనేక వేదమంత్రములను పేర్కొనవచ్చును.

పాశ్చాత్య విద్వాంసులు-వేదోక్త ఈశ్వరుడు

వికాసవాదమునెడ, క్రైస్తవమునెడ పక్షపాతముతోకూడిన వ్యామోహమును వీడిన పాశ్చాత్య విద్వాంసులుగూడ వేదోక్త ఏకేశ్వరుని అత్యంత స్పష్టముగ అంగీకరించినారు. ఉదాహరణకు చార్ల్స్ కోల్‌మన్ అను ప్రసిద్ధ పాశ్చాత్య విద్వాంసుడు మహత్వపూర్ణమైన శైలిలో వేదోక్త ఏకేశ్వరుని ప్రతిపాదించినాడు.

"The Almighty. Infinite, Eternal, Incomprehensible, Selfexistent Being, He who sees everything though never seen is Brahma-the One Un-known True Being, the Creator, Preserver and Destroyer of the universe. Under such and innumerable other definitions is the Deity Acknowledged in the Vedas"

(Mythology of the Hindus by Charles Coleman)

సారాంశము:- వేదములందు సర్వశక్తిమంతుడు, అనంతుడు, నిత్యుడు, అవిజ్ఞేయుడు, స్వయంభువు, సర్వజ్ఞుడు, సృష్టి ఉత్పత్తిస్థితిలయకర్తయైన ఏకతత్త్వము ప్రతిపాదింపబడినది.

కౌంట్ జార్న్‌స్జర్నె (Count Jarnstjerne) అను ప్రసిద్ధ విద్వాంసుడు Theogony of Hindus పుట ౫౩లో వేదమంత్రముల నుదాహరించుచు ఇట్లు వ్రాసినాడు-"These truly sublime ideas cannot fail to convince us that the Vedas recognise only One God, who is Almighty, Infinite, Eternal, Self-Existent, the Light and Lord of the Universe." ఈ ఉదాహరణములందు ప్రకటిత భావమువలన వేదములు నిశ్చయముగ ఏకేశ్వరునే ప్రతిపాదించుచున్నవని నిర్ణయింపవలసి వచ్చుచున్నది. ఆ ఈశ్వరుడు సర్వశక్తిమంతుడు, అనంతుడు, నిత్యుడు, స్వయంభువు, సర్వజగత్ప్రకాశకుడు, విశ్వపతి.

జర్మను విద్వాంసుడు శ్లీగల్ మున్నగువారు గూడ ఇట్టి భావములనే వెలిబుచ్చినారు- "It cannot be denied that the early Indians possessed a knowledge of True God." (Wisdom of the Ancient Indians) ప్రాచీన ఆర్యులు నిజమైన ఈశ్వరుని తెలిసికొనియుండి రనుటను కాదనలేము.

పారసీక విద్వాంసుడైన పుర్దున్‌దాదాచాన్, B.A., L.L.B. D.Th "Philosophy of Zoroastrianism and comparative study of Religions" అను పుస్తకమున "The Vedas teach nothing but Monotheism of the purest kind" -'వేదములు విశుద్ధమైన ఏకేశ్వరుని బోధించుచున్న వని పేర్కొన్నాడు.'

సర్ యామిన్‌ఖాన్ అను మహమ్మదీయ విద్వాంసుడు "God, Soul and Universe in Science and Islam" అను గ్రంథమున ఇట్టి భావమునే ప్రకటించినాడు. స్వామీ దయానందసరస్వతిని గూర్చి అతడిట్లు వ్రాసినాడు- "Swamy Dayananda, a man of great learning began to preach the old religion of the Vedas which conceived Unity of God." (Page 3) స్వామీ దయానందుడు గొప్ప విద్వాంసుడు. అతడు ఏకేశ్వర ప్రతిపాదన గల ప్రాచీన వైదికధర్మమును ప్రచారము చేయసాగెను.

వేదము ప్రతిపాదించు ఈశ్వరుడు సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, నిరాకారుడు, న్యాయకారీ, దయాళువు, జగత్కర్త, పోషకుడు, లయకారుడు. అతడొకడే పూజనీయుడు. అతని శాశ్వత నియమములు భౌతిక నైతిక ప్రపంచమందంతట పనిచేయుచున్నవి. వీనికి వేదమున ఋతము, సత్యము అను పేర్లు గలవు.

ఇది విజ్ఞానయుగము ఆధునిక విజ్ఞానము ఒకవైపు అత్యద్భుత ఆవిష్కరణములద్వారా ప్రపంచమును ఆశ్చర్యచకిత మొనర్చగా మరొకవైపు అది ఈశ్వరవాదమునే నాశన మొనర్చినది అని పలువురు భావించుచున్నారు.

"ప్రసిద్ధ వైజ్ఞానికులందరు ఈశ్వర విరోధు లని, ఈ ప్రపంచమును నిర్మించు వాడెవడును లేదని, అది వికాసవాదము ననుసరించి (స్వయముగానే)తనంతకుతానే ఉత్పన్నమగునని, నశించునని నిరూపించినారు" అని పలువురు భావించుచున్నారు. కమ్యూనిజము పేర గూడ రష్యా మున్నగు ప్రాంతములందు అనీశ్వరవాదప్రచారము జరుగుచున్నది. యువకులపై ఇది దుష్ప్రభావము కలిగించుచున్నది.దీనివలన వారు శీలభ్రష్టులగుదు రను* భయము గలదు. కావున ఆధునిక వైజ్ఞానికపిత యని పేరు గాంచిన సర్ ఐజాక్ న్యూటన్ మరియు ఇతర వైజ్ఞానికులు ఈశ్వరునిగూర్చి వెలిబుచ్చిన భావములను చదువరుల ముందుంచుచున్నాను. ఈ దేశములోని మేధావులు వేదోక్త ఏకేశ్వరసిద్ధాంతమును దేశమంతటను వ్యాపింపజేసి, దౌర్భాగ్యమున మనదేశమున వ్యాపించుచున్న నిరీశ్వరవాదమును తొలగించుటలో సహాయకులగుదురు గాక!

<u>సర్ న్యూటన్ అభిప్రాయము</u>:—ఆధునికపిత యని ప్రసిద్ధిగాంచిన సర్ ఐజాక్ న్యూటన్ పూర్ణఈశ్వరవిశ్వాసి యని ముందుగా నేను అతని మాటలలోనే తెలుప దలచినాను. అతడు 'ప్రిన్సిపల్' అను జ్యోతిషశాస్త్ర విషయక గ్రంథమున ''All this material universe is the handwork of One Omniscient and Omnipotent Creator'' 'ఈ సమస్త భౌతిక జగత్తు సర్వజ్ఞుడు,సర్వశక్తిమంతుడు నైన ఒకేపరమేశ్వరుని సృష్టి' అని వ్రాసినాడు.ఆ పరమేశ్వరుని గుణముల వర్ణించుచు ''We are, therefore, to acknowledge One God, Infinite, Eternal, Omnipresent, Omnipotent, the Creator of all things, most Wise, most Just, most Good, most Holy'' (Quoted from 'The Metaphysical Foundations' Modern Science by Arthur Burt, S.T.M Ph.D. Page 282)-అనంతుడు, నిత్యుడు,సర్వజ్ఞుడు,సర్వవ్యాపకుడు, సర్వశక్తిమంతుడు, సృష్టికర్త, సర్వోపరి న్యాయకారీ, పరమపవిత్రుడు నైన ఒక ఈశ్వరుని అస్తిత్వమును అంగీకరింపవలసి వచ్చును-అని వ్రాసినాడు.

ఈ వాక్యమును చదివినపుడు "ఈశ్వరుడు సచ్చిదానందస్వరూపుడు, నిరాకారుడు, సర్వశక్తిమంతుడు, న్యాయకారీ, దయాళువు, అజన్ముడు, అనంతుడు, నిర్వికారుడు, అనాదీ, అనుపముడు, సర్వాధారుడు, సర్వేశ్వరుడు, సర్వవ్యాపకుడు, సర్వాంతర్యామి, అజరుడు, అమరుడు, అభయుడు, నిత్యుడు, పవిత్రుడు మరియు సృష్టికర్త. అతనినే ఉపాసింపదగును' అను ఆర్యసమాజపు రెండవ నియమము గుర్తుకు రాకపూనదు.

---

*ఈ నాస్తికవాదమువలన మానవసమాజము మానవత్వాన్ని విడిచి దానవత్వాన్ని అనుసరించుచున్న విషయము అందరికి తెలిసినదే. (సంపాదకుడు)

తాను రచించిన Optickఅను గ్రంథమున ''Whence is it that nature doth nothing in vain and whence arises all that order and beauty which we see in the world'' -ప్రకృతి ఏ కార్యమునైనను వ్యర్థముగా చేయకుండుటకు కారణమేమి? ప్రపంచమున కనుపించు వ్యవస్థ మరియు సౌందర్యము ఎచ్చటినుండి వచ్చుచున్నవి? అని ప్రశ్నించి దానికి సరియైన సమాధానము నిట్లు పేర్కొన్నాడు-

''These things being rightly despatched, does it not appear from phenomina that there is Supreme Being Incorporal, Living, Intelligent, Omnipresent, Who in infinite space sees the things. themselves intimately and thoroughly,perceives them and comprehends them wholly by their immediate presence to himself (Opticks by Sir Newton, Page 344)-'ఈ విషయమును సరిగా అర్థము చేసికొన్నచో నిరాకారుడు, చేతనుడు, బుద్ధిమంతుడు, సర్వవ్యాపకుడు ఒకడు కలడనియు అతడు సమస్తపదార్థములను యథార్థరూపమున సంపూర్ణముగ చూచుచు అంతర్యామీ రూపమున ఉన్నదాని నున్నట్లుగ తెలిసికొనుచున్నాడు అని స్పష్టమగుటలేదా?'

<u>సర్ ఆలీవర్‌లాజ్ అభిప్రాయము</u>:- లాజ్ సమకాలీన వైజ్ఞానికులలో గొప్పవాడు. అతడు 'రాయల్ సొసైటీ'కిని 'బ్రిటిష్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్'కును అధ్యక్షుడుగా నుండెను. అతడొక వ్యాసమున నిట్లు వ్రాసినాడు- ''We are deaf and dumb to the infinite grandeur around us unless we have insight to appreciate the whole and so to recognise in the woven fabric of existence, flowing steadily from the loom in an infinite progress towards perfection the evergrowing garment of a transendent God'' (Is modern Intelligence ontgrowing God? by V.T. Sunderland, Page 197)

భావము:- సమస్త జగత్తుయొక్క మహత్త్వమును గ్రహింపనంతవరకును, దానియందు వ్యాపించియున్న సర్వవ్యాపకుడగు పరమేశ్వరుని అస్తిత్వమును అంగీకరించు అంతరికదృష్టిని, బుద్ధిని కలిగియుండనంతవరకును మనచుట్టుగల అనంత సౌందర్యవిషయమున మనము చెవిటివారము, మూగవారముగనే ఉందుము.

<u>లార్డ్ కెల్విన్ అభిప్రాయము</u>:- పందొమ్మిదవ శతాబ్దపు సుప్రసిద్ధ వైజ్ఞానికుడు లార్డ్ కెల్విన్ స్పష్టముగా నిట్లు ఉద్ఘోషించినాడు-''Science positively affirms Creative Power. We are absolutely forced by science to believe with perfect confidence in a Directive Power, in an influence other than physical or electrical forces.'' (Quoted in 'Science and Religion' by Seven men of Science, Page, 48) - విజ్ఞానము ఒక సృష్టికర్త

ఉనికిని స్పష్టముగా ప్రతిపాదించుచున్నది. ఆ నియామకశక్తియందు పూర్ణవిశ్వాస ముంచుటకు విజ్ఞానము మనలను వివశులజేయుచున్నది. ఆ శక్తి భౌతిక విద్యుత్తుకు సంబంధించిన శక్తులకన్న భిన్నమైనది.

లూయీ పాశ్చర్ అను సుప్రసిద్ధ విద్వాంసుని అద్భుత వాక్యములను నిట పేర్కొనుచున్నాము — "Posterity will one day laugh at the foolishness of the modern materialistic philosophers. The more I study nature, the more I stand amazed at the works of the Creator."- భావిసంతతి ప్రకృతివాదులైన నేటి (ఆధునిక) దార్శనికుల మూర్ఖత్వమును గాంచి అపహసించ గలదు. నేను ప్రకృతి నెంతగా అధ్యయనము చేయుచున్నానో పరమేశ్వరుని కార్యములను చూచి అంతగానే ఆశ్చర్యచకితుడ నగుచున్నాను.

థామస్ ఎడిసన్ ఒక సుప్రసిద్ధ వైజ్ఞానికుడు, ఆవిష్కర్త. ఈశ్వరుని అస్తిత్వమును సమర్థించుచు అతడు ఇట్లు వ్రాసినాడు— "Too many people have got a microscopic idea of the Creator. If they would only study His wonderful works as shown in nature herself and the natural laws of the Universe, they would have a much broader idea of the Great Engineer. Indeed I can almost prove his existence by Chemistry. One thing is certain. The Universe is dominated by intelligence. I tell you, no person can be brought into close contact with the mysteries of the nature or make a study of Chemistry, without being convinced that behind all, there is Supreme Intelligence. I am convinced of that. I can perhaps, sometime demonstrate the existence of such intelligence with the certainty of a demonstration in mathematics." (Is Modern Intelligence outgrowing God. by V.T. Sunderland.)- సృష్టికర్త గురించి చాలమందికి అణుమాత్ర జ్ఞానమే కలదు. వారు ప్రకృతిలో కానవగు సృష్టికర్తయొక్క అద్భుతకార్యమును, సృష్టి నియమములను పరిశీలించిరేని వారికి ఆ మహాస్రష్టను గూర్చిన అధికవిస్తృత జ్ఞానము కలుగగలదు. నేను రసాయనవిజ్ఞానముద్వారా అతని అస్తిత్వమును నిరూపించగల్గుదును. ప్రపంచమంతయు బుద్ధిచే పరివ్యాప్తమై యున్నదనుట నిశ్చయము. అన్నిటి వెనుక ఒక (పరమేశ్వరుని) సర్వోత్కృష్టశక్తి క్రియాశీలమైయున్నదని విశ్వసింపకున్న ఏ వ్యక్తియు ప్రకృతి రహస్యములను కనుగొనజాలడు, రసాయనశాస్త్ర అధ్యయనము చేయజాలడు, అని నా నమ్మకము. ఈ విషయమును నేను గణితమువలె స్పష్టముగ ప్రదర్శింపగల్గుదును.

డాక్టర్ మాస్టర్‌మన్, F.R.S., M.A., D.Sc., F R S E. అభిప్రాయము— "The more we discover of his handiwork, the more we become assured of His existence." (The Religion of the Scientists, by Drawbridge, M.A., P. 121.) ఆ పరమేశ్వరుని సృష్టిని ఎంతగా పరిశీలించిన అతని అస్తిత్వమునందు మన విశ్వాస మంతగా దృఢమగును.

డా. బీ. మూర్, M.D. D.Sc., F.R.S. 'The Origin and Nature of Life' అను మహత్వపూర్ణ గ్రంథము పుట ౨౩లో ఇట్లు వ్రాసినాడు— "The ordered beauty of the world and nature suggests an infinite intelligence with powers of action such as no man or other creature possesses" భౌతిక జగత్తులోని క్రమబద్ధమైన సౌందర్యము క్రియాశక్తి గల ఒక అపరిమిత బుద్ధిని ప్రకటించుచున్నది. ఇట్టి బుద్ధి మానవులలోగాని ఇతర ప్రాణులలోగాని లేదు.

జగత్ప్రసిద్ధ వైజ్ఞానికుడైన ఐన్‌స్టీన్ అభిప్రాయము:— "I believe in God who reveals Himself in the orderly harmony of the universe. I believe that intelligence is manifested through out all nature. The basis of all scientific work is the conviction that the world is an ordered and comprehensive entity and not a thing of chance." (Science and the idea of God by W M. Earnest Hacking)- ప్రపంచ మందలి క్రమబద్ధమైన పొందిక రూపమున తనను ప్రకటించుకొనుచున్న ఆ ఈశ్వరుని ఉనికిని నేను విశ్వసించుచున్నాను. ప్రకృతియందంతట బుద్ధికుశలత ప్రకటిత మగుచున్నదని నా విశ్వాసము. "ప్రపంచము క్రమబద్ధము, సమగ్రమునైన ఒక వాస్తవిక (తత్త్వ)ము. అది ఆకస్మికముగ ఏర్పడిన వస్తువు కాదు "అను విశ్వాసమే వైజ్ఞానిక ప్రక్రియ లన్నిటికిని మూలాధారము.

ఇట్లే The Supreme Intelligence in and above nature అను విషయముగూర్చి ప్రసంగించిన ప్రొ. ఫ్లెమింగ్, M.A., D.Sc., F.R.S. (ఈశ్వరుని అస్తిత్వమును గట్టిగా సమర్థించుచు ఒసగిన వీరి మహత్వపూర్ణమైన ప్రసంగము 'Science and Religion by Seven Men of Science" పుట ౫౮లో ముద్రితమైనది), Human Destiny రచయిత మోయల్ కొమ్టే మరియు అనేక ఇతర సుప్రసిద్ధ వైజ్ఞానికులు వెలిబుచ్చిన ఈశ్వరవాద సమర్థక భావములను ఉదాహరింపవచ్చును. కాని గ్రంథవిస్తర భీతివలన అట్లు చేయుట లేదు. కొద్దిమంది వైజ్ఞానికులే ఇట్లభిప్రాయపడుచున్నారని తలంపవలదు. అట్లు తలంతురేమోయని ఇచట డా. పాల్ కేరస్ వ్రాసిన సుప్రసిద్ధ గ్రంథము 'The Religion of Science' నుండి దిగువ ప్రసంగమును ఉదాహరించుచున్నాను.

''The Religion of Science is not atheistic, but theistic. God determines the laws of any possible kind of nature. God is that which determines the shape of nature and directs the course of energy.'' విజ్ఞానమతము నాస్తికము గాదు, ఆస్తికమే. ప్రకృతి నియమములను, రూపమును నియమించువాడు పరమేశ్వరుడు. అతడే శక్తి విధానప్రేరకుడు.

భౌతిక వికాసవాదమును విశ్వసించు వైజ్ఞానికులుగూడ నేడు సామాన్యముగ ఈశ్వరుని అస్తిత్వమును కాదనరు. హెన్రీడ్రైమండ్ అను ప్రసిద్ధ వైజ్ఞానికుని మాటలలో వారు''Evolution shows God every where'' (Is Modern Intelligence outgrowing God? Page 200)- వికాసవాదము సర్వత్ర ఈశ్వరుని ప్రదర్శించుచున్నది, అతని అస్తిత్వమును నిరూపించుచున్నది అని యందురు. వైజ్ఞానికులు మానవ శరీరధారియై, పరిమితశక్తి సామర్థ్యములు గల్గిన ఈశ్వరుని వ్యతిరేకించుచున్నారే కాని వేదోక్త ఈశ్వరుని కాదు.

ప్రొ. ఫ్లెమింగ్ ౧౯౧౪ నవంబరులో లండనులో ''The Supreme Intelligence in and above Nature''- "ప్రకృతిలోపల, బయట సర్వజ్ఞ సత్తా"అను పేర నిర్వహింపబడిన విజ్ఞాన సప్తాహము (Science Week) న యుక్తిపూర్వకముగ ప్రసంగించి మహత్త్వపూర్ణమైన శబ్దములలో నిట్లు ముగించిరి-

'What Science yeilds? We can say that scientific study most certainly shows us the presence in this physical universe of an order, stability, Directive power and intelligibility. These qualities are not spontaneously produced. They do not come by choice. This universe is not merely a thing. It is a thought and thought implies and necessitates a thinker. Hence there is in this universe a Supreme thinker or Intelligence of which our own intelligence is but a faint copy.'' (Science and Religion by Seven Men of Science, Page 48) విజ్ఞానము మనకేమి ప్రసాదించును? వైజ్ఞానిక పరిశీలనము = అధ్యయనము మనకు ఈ భౌతిక జగత్తున నిశ్చయముగ ఒక క్రమము, వ్యవస్థ, స్థిరత, సంచాలనశక్తి, బుద్ధిని ప్రదర్శించుచున్నదని యనవచ్చును. ఈ గుణములు స్వయముగా ప్రకటము కావు. ఆకస్మికముగా ఏర్పడవు. ఈ ప్రపంచము కేవలము ఒక వస్తువుమాత్రమే కాదు. ఇదియొక ఆలోచనాపరిణామము. ఆలోచన ఆలోచించువాడు అవశ్యముగ నుండి తీరునని తెలుపును. కావున ఈ జగత్తున సర్వోత్కృష్టమైన గొప్ప ఆలోచనాపరుడు లేదా బుద్ధిమంతుడు గలడు. మనబుద్ధి అతని బుద్ధికి ఒక అస్పష్టమైన ఛాయవంటిది మాత్రమే.

విజ్ఞానముద్వారా ఈశ్వరుని అస్తిత్వమును ప్రొ. ఫ్లెమింగ్ ఎంత స్పష్టముగా సమర్థించినాడో పాఠకులు ఇంతటితోనే గ్రహింపవచ్చును.

ప్రొ. ఏ. క్రెస్సీమోరీసన్ సుప్రసిద్ధ వైజ్ఞానికుడు. అతడు న్యూయార్క్ విజ్ఞాన సంస్థ (Academy of Sciences)కు అధ్యక్షుడుగా నుండెను. వైజ్ఞానికుడు ఈశ్వరుని విశ్వసించుటకు ఏడు కారణములు [Seven Reasons why a Scientist Believes in God] అను ఇతని వ్యాసము రీడర్స్‌డైజెస్ట్, జనవరి ౧౯౪౮ సంచికలో ప్రచురింపబడినది. ఈ మాసపత్రిక ౧౩ భాషలలో ౨ంకోట్ల ప్రతులు ప్రతినెల అమ్ముడగును. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయములో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా నుండిన కౌల్సన్, ఎఫ్.ఆర్.ఎస్. మొదలగువారు విశేషముగా కోరినందున అదే వ్యాసము ౧౯౬౦ నవంబరు సంచికలో పునర్ముద్రితమైనది. ఈ మహత్త్వపూర్ణ వ్యాసములోని ప్రారంభ పరిచ్ఛేదము దిగువ వ్రాయబడుచున్నది—''We are still in the dawn of the Scientific age and every increase of light reveals more brightly the handiwork of an intelligent creator In the 90 years since Darwin, we have made stupendous discoveries, with a spirit of scientific humility and of faith grounded in knowledge Seven Reasons why a Scientist Believes in God by A Cressy Morrisson, Former President of the New York Accedemy of Sciences-from Readers Digest Nov. 1960)- "మనమింకను విజ్ఞానయుగపు ఉషః కాలమునందే యున్నాము. మనలో వృద్ధిజెందు జ్యోతి = జ్ఞానము బుద్ధిమంతుడైన ఒక జగత్కర్తయొక్క కృతిని అతి స్పష్టముగ కనబరచుచున్నది. డార్విన్ పిదప ౯౦ సంవత్సరములలో మనము మహత్త్వపూర్ణమైన ఆవిష్కరణముల నొనర్చితిమి. వైజ్ఞానిక వినయముతోను జ్ఞానపూర్వక విశ్వాసభావముతోను మనము ఈశ్వరునియొక్క అస్తిత్వానుభూతికి కడు సమీపము చేరుకొనుచున్నాము."దీనిపిదప అతడు ఈశ్వర అస్తిత్వసిద్ధికై ఏడు ప్రబలమైన కారణముల తెలిపినాడు. విస్తర భీతి వలన వానినిట పేర్కొనుటలేదు.

Charles Eliot అను నాలోచనాపరుడైన వైజ్ఞానికుడు ఇట్లు వ్రాసినాడు— ''The evidence is overwhelming that there exists an eternal energy, which is intelligent and purposeful and which inspires the whole creation instant of time and throughout the infinite space.''- బుద్ధియుక్తము, ప్రయోజనకరమునైన ఒక సనాతన నిత్యశక్తి కలదనుటకు ప్రబలమైన సాక్ష్యము గలదు. ఆ శక్తి సమస్త ప్రపంచమునకు సర్వకాలములందును స్ఫూర్తి నిచ్చుచున్నది.

కరోలస్ లినో (Corollus Linnaues) అను వనస్పతి శాస్త్రజ్ఞుడిట్లు చాటెను- "In my scientific studies of the plant world, I see God every where" వనస్పతి జగత్తును వైజ్ఞానిక దృష్టితో పరిశీలించునపుడు నేను సర్వత్ర పరమాత్మని దర్శింతును.

సర్ ఆర్థర్ ఎడింగ్టన్ ఒక సుప్రసిద్ధవైజ్ఞానికుడు, జ్యోతిష్కుడు. అతని రచనల సారాంశము-"ఆధునిక విజ్ఞానము ౧౯వ శతాబ్దపు భౌతికవాదమును, అదృష్టవాదమును త్యజింపవలసియుండును. ఎందుకనగా అది ప్రపంచ నిర్మాణమునకు సమాధానము కేవలము యాంత్రిక వ్యాఖ్యానము ద్వారానే కాగల్గు నను చున్నది. ధర్మముయొక్క సంబంధము ఆత్మతోను మనస్సుతోను గలదు.అది విడదీయరానిది."

రాబర్ట్ మిల్లికాన్ అను వైజ్ఞానికుడు "God is the unifying principal of the universe"-పరమేశ్వరుడు ప్రపంచ సంయోజక తత్వము. (పరమాణువులను సంయుక్తముచేసి జగద్రూపమునమార్చు తత్వము. —సంపాదకుడు)

ఈశ్వరుని వ్యతిరేకించిన వైజ్ఞానికులు బైబిలు, పురాణాదులలో వర్ణితమైన మనుష్యులవంటి కల్పిత ఈశ్వరుని వ్యతిరేకించినారేగాని ఈశ్వరుని అస్తిత్వమును మాత్రము వ్యతిరేకించలేదు. ఉదాహరణకు సీ.యన్. మిడిల్‌మన్ F.R.S.I.E. అను వైజ్ఞానికుడు బైబిలులో ప్రతిపాదింపబడిన ఈశ్వరుని గురించి-"Such anthropomorphism is childish"-"మానవునివంటి ఈశ్వరుని కల్పన బాలబుద్ధియే." అని వ్రాసినాడు.

విజ్ఞానము సాకార ఈశ్వరభావనను ఖండించునా అను ప్రశ్నకు ప్రొ. V.D. Kohni, F.R.S., D.Sc., L.L.D., F.C.S. అను వైజ్ఞానికుడు—"I think it does assuming the personal God to have human attitude" "ఔను. సాకారుడైన ఈశ్వరుడు మనుష్యులవలె రాగద్వేష, సుఖదుఃఖాదియుక్తుడై యుండునని విజ్ఞానము సాకార ఈశ్వరవాదమును నిరాకరించుచున్నది" అని సమాధాన మొసగినాడు. ఇటువంటిసమాధానమే యొసగుచు ఆకాలపు న్యూజీలాండ్ విశ్వవిద్యాలయపు అనుబంధ కళాశాల, కౌంటర్బరీ భౌతికశాస్త్ర ఆచార్యుడైన ప్రొఫెసర్ సీ.యస్.ఫాదర్, F.R.S. D Sc., ఇట్లు వ్రాసినాడు— "The idea of a personal God as thought by Jesus Christ would seem to be very different from the conception of Scientific men. I see no realisation of the stupendous significance which must be to the power behind the universe in Jesus' teachings of the church today."-ఈశ్వర స్వరూపముగూర్చి క్రీస్తు వెలిబుచ్చిన భావములు వైజ్ఞానికుల భావములకు పూర్తిగా భిన్నములుగ కనిపించును.

నేటి చర్చిలోని క్రీస్తుబోధలలో ప్రపంచమున క్రియాశీలమైయున్న ఆ మహత్తరశక్తి యొక్క మహత్త్వానుభూతి కలుగుట లేదు.

ఇట్లే ఇతర వైజ్ఞానికులెందరో బైబిలు మున్నగువానిలో ప్రతిపాదింపబడిన సాకారుడైన పరిమిత ఈశ్వరుని అస్తిత్వమును నిరాకరించినారేగాని సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సృష్టికర్తయునైన పరమేశ్వరుని అస్తిత్వమునెంత మాత్రము నిరాకరింపలేదు.

వైజ్ఞానికు లనేకులు (అందరుకాదు) వికాసవాదము నంగీకరింతురు. కావున వారు ఈశ్వరు నంగీకరింప రని చాలమంది బావించుచున్నారు. కాని ఇది నిజము కాదు. వికాసవాదమును విశ్వసించుట జగత్కర్తృత్వమునందు విశ్వాసమునకు పూర్తిగా విరోధమా అను ప్రశ్నకు ఒక రసాయనశాస్త్ర ప్రొఫెసర్ ఇట్లు సమాధాన మొసగినాడు-"ఈశ్వరుడనగా బైబిలులో ప్రతిపాదింపబడిన సాకార ఈశ్వరుడుగాక సంపూర్ణ జగత్తును సృష్టించు కర్తృత్వశక్తి యగుచో దీనికి వికాసవాదమునకు ఎట్టి విరోధమును లేదు. అంతేగాదు నిరాకార ఈశ్వర విరోధులకు (సాకారులకు) ఇది విరుద్ధము."

ఈ భావమునే సమర్థించుచు హెన్రీడ్రైమండ్ అను ప్రసిద్ధ వైజ్ఞానికుడు- ''Evolution shows God everywhere''-'వికాసము సర్వత్ర ఈశ్వరుని ఉనికిని ప్రదర్శించుచున్నది' అని వ్రాసినాడు. కావున వికాసవాదమునందు విశ్వాసముగల వైజ్ఞానికులందరు ఈశ్వరుని నమ్మరనుకొనుట అసత్యము.

దిగువ పేర్కొనబడిన ఆర్యసమాజ ద్వితీయ నియమమున ప్రతిపాదింపబడిన ఈశ్వరస్వరూపము వాస్తవమున విజ్ఞానసమ్మతము, తర్కసంగతము.

"ఈశ్వరుడు సచ్చిదానందస్వరూపుడు, నిరాకారుడు, సర్వశక్తిమంతుడు, న్యాయకారి, దయాళువు, అజన్ముడు, అనంతుడు, నిర్వికారుడు, అనాది,అనుపముడు, సర్వాధారుడు, సర్వేశ్వరుడు, సర్వవ్యాపకుడు, సర్వాంతర్యామి, అజరుడు, అమరుడు, అభయుడు, నిత్యుడు, పవిత్రుడు మరియు సృష్టికర్త. అతనినే ఉపాసింపదగును."

నేడు విజ్ఞానము వేదోక్త ఈశ్వరుని దృఢముగా సమర్థించుచున్నది. ఇది హర్షింపదగినది. విజ్ఞానము ఆస్తికత్వముల మధుర మేళనము వేదోక్త ఈశ్వర మహత్వమును డిండిమఘోషతో చాటుచు మానవుల సుఖశాంతి స్రోతస్సులను నిరంతరము ప్రవహింపజేయు సమయము ఎంతో దూరము లేదు.

L.M.

ఆర్ష గురుకులము వడ్లూరు, కామారెడ్డి.

మానవుడు సమస్త దుఃఖములనుండి విముక్తుడై పూర్ణానందమును అనుభవించుటకు భగవంతు డొసగిన పవిత్రజ్ఞానభాండారమే వేదము. మానవుడు ప్రపంచమున వేదముననుసరించి జీవించినపుడు ఇహపరలోక సుఖములను అనుభవించినాడు. మధ్యకాలములో లుప్తప్రాయమైపోయిన వేదధర్మమును ఉద్ధరించినది ఋషి దయానందుడే. శాంతిమయ జీవనముసకు కావలసిన వేదజ్ఞానమును, జీవితమున దానిననుసరించు పద్ధతిని ప్రసాదించుటకు ఈ ఆర్షగురుకులము స్థాపించబడినది. ఇక్కడ వేద వేదాంగములలోనున్న అనేక విద్యలు నేర్పించబడును. ప్రాచీన గురుశిష్యపరంపర ననుసరిస్తూ యోగాభ్యాసపూర్వకముగా జీవననిర్మాణము చేయబడును. దేశధర్మోద్ధరణకై జీవితము నర్పించగల్గిన తపస్సంపన్నులైన విద్వాంసులను నిర్మించుట దీని ముఖ్యోద్దేశ్యము.

ఈ గురుకులముద్వారా ఉత్కృష్టమైన మానవ సమాజమును నిర్మించుటకై "వేదధర్మము" అను మాస పత్రిక ప్రచురింపబడుచున్నది. ఇందు విశిష్టమైన విద్వాంసుల పరిష్కృతములు జ్ఞానవిజ్ఞానపూరితములునైన వ్యాసము లుండును. ఇందు ఎటువంటి ప్రకటన లుండవు. పెద్ద ఎత్తున వైదికసాహిత్యమును సృజించి సమాజమున కందించి సమాజములో నైతిక చైతన్యమును జాగృతమొనర్చుట దీనిలో గల ప్రముఖమగు ఆ[illegible]శము. దీని ఆజీవన శుల్కము రూ. ౨౫౦, వార్షిక శుల్కము రూపాయలు ౨౦-౦౦

గురుకులముద్వారా ఆరంభించబడిన వేదధర్మ గ్రంథమాలలో ఇది ద్వితీయ పుష్పము. మేమీ కార్యసాధనకై పత్రికకు శాశ్వత గ్రాహకులను చేయుచున్నాము. వేయి రూపాయలు మొదలు ఐదు వేల వరకు ఇవ్వగల పోషకవర్గముగూడ సమకూరుచున్నది. మాకు ఇట్టి సహకారము ఎంతతొందరగా ఎంత ఎక్కువగా లభించునో అంత తొందరగా అంత పరిమాణములో మేమీ పనిని చేయగలము. మీరు పత్రికకు శాశ్వత గ్రాహకులై ఇతరులను గ్రాహకులుగా చేర్చి వైదిక ధర్మప్రచారమున చేయూత నొసగగలరు.

పుస్తక ప్రాప్తిస్థానములు:

౧. ఆర్షగురుకులము, కామారెడ్డి-౫౦౩౧౧౧, ఇందూరు జిల్లా
౨. ఉమా ఫోటో స్టూడియో స్టేషన్ మార్గము, కామారెడ్డి. ౫౦౩౧౧౧
౩. గుప్తా బ్రదర్స్, తిలక్ మార్గము, కామారెడ్డి. ౫౦౩౧౧౧
౪. వీరభద్ర ట్రేడర్స్, దేవీ మార్గము, ఇందూరు ౫౦౩౦౦౧
౫. ఆర్యసమాజము. ఇందూరు. ౫౦౩౦౦౧
౬. ఆర్యసమాజము, పిట్లం, బాన్స్‌వాడ, జిల్లా ఇందూరు
౭. ఆర్యసమాజము, కామారెడ్డి, జిల్లా ఇందూరు ౫౦౩౧౧౧

ముద్రణ: ఆంజనేయ ముద్రణాలయము, కామారెడ్డి.